# ఈ సమాజం ఏం చేస్తోంది..?

## గంగుల నరసింహారెడ్డి

"ఎందుకు తాగొచ్చావని నన్నే నిలదీసి అడుగుతున్నావు, ఎంత ధైర్యమే నీకు.. " గుభీ గుభీ మంటూ గుద్దిన చప్పుడు..." మీ అమ్మగారి సొమ్మేమైనా తెచ్చి పెడుతున్నావా, నా కివ్వాల్సిన కట్నం డబ్బులే ఇంకా ఇవ్వకుండా మీ నాన్న గింజుకుంటున్నాడు, నడు ఇంట్లోంచి బయటకు నడు...." మళ్ళీ కొట్టిన చప్పుడు, రెక్కపట్టి ఈడ్చిన చప్పుడు, కీలగా వినిపిస్తున్న ఏడుపు... తన ఏడుపు బయట వాళ్ళకి వినబడకూడదని గొంతులోనే అదిమిపట్టుకుంటున్న నిస్సహాయపు ఏడుపు. ఆ వెంటనే పిల్లలు కెవ్వున ఏడ్చిన ఏడుపు!

"ఛత్ నోరుమూయండ్రా, మిమ్మల్ని తంతాను."

కంచం విసిరేసిన చప్పుడు.

పిల్లల ఏడుపులు వెక్కిళ్ళుగా మారుతున్నాయి.

ఇదంతా జరుగుతున్న ఇంటికి ఎదురింట్లో పూలమొక్కల మధ్య కుర్చీ వేసుకుని కబుర్లు చెప్పుకుంటున్న ప్రభాకర్, శేషగిరి, దయానందం ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు

"ఆ దుర్మార్గుడు మళ్ళీ తాగొచ్చినట్టుంది" అంది అప్పుడే ట్రేలో కాఫీలు తెచ్చిన సుమలత.

"హాఁ, ఏం చేస్తాం, ఆ అమ్మాయి ఎంతయినా దురదృష్టవంతురాలు. సుబ్బారావు త్రాగుడు ఈ మధ్య మరీ ఎక్కువైనట్టుంది" భారంగా మూలిగాడు ప్రభాకర్ భార్య మాటలకు.

అందరు కప్పులు అందుకున్నారు కాని ఎవరూ త్రాగడం లేదు. ఆహ్లాదకరమైన వాతావరణం కాస్త గంభీరమై పోయింది.

"తాగొచ్చిన ప్రతిసారి కొట్టడమేనా?" అడిగాడు దయానందం అతను నాలుగిళ్ళ అవతల ఉంటాడు.

"అవునండి, తిట్లు, దెబ్బలు, పాపం ఆమె, ఆ పిల్లల ఏడ్పులు మాకు పెద్ద న్యూసెన్స్ అయిపోయిందనుకోండి" అన్నాడు శేషగిరి అతను సుబ్బారావు ఇంటి ప్రక్క ఇంట్లో ఉంటాడు.

అది నగరానికి దూరంగా కట్టిన హౌసింగ్ బోర్డు కాలనీ. అందులో ఉన్నవారంతా ఉద్యోగస్తులే. ఆఫీసు నుండి ఇంటికి రాగానే ప్రశాంతమైన వాతావరణంలో సాయంత్రాలు హాయిగా ఆటలతోనూ, కబుర్లతోనూ కాలక్షేపం చేస్తుంటారు. అటువంటి కాలనీలో తమకు ఇల్లు రావడం, తాము అక్కడ ఉండడం తమ అదృష్టంగా భావిస్తుంటారు.

అటువంటి తులసివనం లాంటి కాలనీలో గంజాయి మొక్క సుబ్బారావు!

అతని తాగుడు, భార్యని కొట్టడం సంగతి కాలనీ వాళ్ళందరికీ తెలిసి పోయింది. ఉదయంపూట ఆఫీసు కెళ్ళే బస్సు ఎక్కడానికి వచ్చినప్పుడు అందరికీ నమస్కారాలు చేసి పలకరిస్తూ చాలా సరదాగా ఉంటాడు.

ఓ మారు ప్రభాకర్– అతనికి చెప్పబోయాడు, "సుబ్బారావుగారూ, మీరిలా త్రాగడం, మా చెల్లాయిని కొట్టడం ఏం బావో లేదండీ."

వెంటనే చాలా సీరియస్సై పోయాడు సుబ్బారావు. "అది నా పర్సనల్ విషయం. అందుకు మీరు సలహాలివ్వడం కూడా ఏం బావో లేదు."

ఏమనలేక పోయాడు ప్రభాకర్. అప్పట్నుంచి సుబ్బారావుతో మాటలు పూర్తిగా తగ్గించేశాడు. ప్రక్కింటి శేషగిరి కూడా చెప్పి చూశాడు కాని లాభం లేకపోయింది.

"అయితే ఆమెనలా రోజూ కొట్టి హింసిస్తుంటే చూస్తూ ఊర్కోవలసిందేనా?" బాధగానూ, ఆవేశంగానూ అడిగాడు దయానందం.

"ఏం చేస్తాం మరి, అది తన వ్యక్తిగత విషయం అంటాడు పైగా తన పెళ్ళాన్ని తను కొట్టుకుంటాను, తిట్టుకుంటా నంటాడు" అన్నాడు ప్రభాకర్

"దానికే మనం సరయిన సమాధానం చెప్పాలి అలా హింసించడం నేరమని మనం సహించమని తెలియ జేయాలి ఇటువంటి వాడిని చూస్తూ ఊర్కుంటే ఏదో ఒక రోజున భార్యపై ఏదో అఘాయిత్యం చేసి చంపేస్తాడు కూడాను."

"అవును చేసినా చేస్తాడు. అప్పుడు పోలీసులకు పట్టించి ఉరిశిక్ష వేయిస్తేగాని ఇలాంటి వాళ్ళకు బుద్ధిరాదు" కసిగా అన్నాడు శేషగిరి.

"కాని ఒక్క విషయం మరచిపోతున్నావు గిరీ, అలా చేయడం వల్ల పోయిన ఓ ఆడకూతురు ప్రాణం తిరిగి వస్తుందా, ఆ పిల్లల జీవితాలు బాగు పడతాయా, ఒక నేరం జరిగిన తరువాత నేరస్తుడిని శిక్షించేదానికన్నా ఆ నేరం జరుగకుండా చేయడం మంచిది కదూ" అన్నాడు దయానందం.

ఒక్క నిమిషం ఏం మాట్లాడలేదు శేషగిరి.

"అవును అన్నయ్యగారూ, మీరు చెప్పింది చాలా కరెక్టు. రేపు సుబ్బారావు కమలగారి ప్రాణాలకు ముప్పు తెస్తే అప్పుడు మనం ఊరేగింపులు తీస్తాం, కట్నం చావుని ఖండించండని కరపత్రాలు అచ్చేయిస్తాం కాని కమల ప్రాణాలు తిరిగి తీసుకురాలేం కదా. తన భార్య ప్రమాదవశాత్తు చనిపోయిందని కోర్టుని నమ్మించి సుబ్బారావు హాయిగా బయటకు వచ్చేసి సంతోషంగా రెండో పెళ్ళి చేసేసు కుంటాడు కూడాను." ఆవేశంగా అంది సుమలత....

"నూటికి నూరుపాళ్ళు నిజం చెప్పావమ్మా, అలాంటి వాడికి రెండో పెళ్ళికైనా తమ అమ్మాయిల్ని ఇవ్వడానికి ఎంతో మంది క్యూలో నిలబడతారు. మన సమాజంలో ఉన్న చిత్రమైన విషయ మేంటంటే రష్‌గా ఉండే రోడ్డుమీద మాంచి వేగంతో రాష్‌గా వెళ్ళేవాణ్ణి ఏమనరు. కాని వాడే యాక్సిడెంట్ చేసి ఎవరి ప్రాణాల్ని తీస్తే వాన్ని చితకబాదుతారు, వాడి వాహనానికి నిప్పంటిస్తారు. కాని యాక్సిడెంటులో పోయిన వాడి ప్రాణాలు తిరిగి తీసుకు రాలేరు కదా" అన్నాడు దయానందం.

చాలా సేపటిదాకా ఎవ్వరేం మాట్లాడ లేదు.

అందరూ ఆలోచిస్తున్నారు.

"అవును, దీనికేదో పరిష్కారం ఆలోచించాలి. వచ్చే ఆదివారం జరుగబోయే మన కాలనీ వెల్ఫేర్ కమిటీ మీటింగ్‌లో - ఈ విషయం చర్చించాలి" అన్నాడు ప్రభాకర్.

"అవునవును" అన్నారు శేషగిరి, దయానందం.

"నేను కూడా మా మహిళా మండలిలో తెలియ జేస్తాను. పరిష్కారం కోసం మేమూ ఆలోచిస్తాం" అంది సుమలత దృఢంగా.

శేషగిరి, దయానందంలు వెళ్ళిపోవడానికి లేచారు.

* * * *

కాలనీ వెల్ఫేర్ కమిటీ మీటింగులో సుబ్బారావు విషయం లేవనెత్తాడు ప్రభాకర్.

సుబ్బారావు చెడు ప్రవర్తనని అందరూ ఖండించారు కాని అతనికి బుద్ధి చెప్పడ మెలాగా అనే పాయింటు దగ్గరే అందరు అయోమయంలో పడిపోయారు.

"నా దగ్గర డబ్బుంది కాబట్టి త్రాగుతాను, నా పెళ్ళాం కాబట్టి కొట్టుకుంటాను" అని అతనంటే ఏమని బదులిస్తాం. మనం ఇచ్చే సమాధానం బలంగా ఉండాలి ముక్కుమీద గుద్దినట్టుగా ఉండాలి, మళ్ళీ ఎదురు చెప్పలేనంత సూటిగా ఉండాలి." అన్నాడు కమిటీ అధ్యక్షుడు.

"అవునవును "

"నిజం నిజం."

అన్నారందరూ ముక్త కంఠంతో.

అప్పుడు లేచాడు దయానందం.

"ఆ సమాధానం నా దగ్గర ఉంది" అన్నాడు తీవ్రంగా. "కాని అందుకు ముందు మనం ఓ చిన్న డ్రామా ఆడవలసి ఉంటుంది."

"ఏమిటది?" అందరిలోనూ ఉత్సుకత, ఉత్సాహం.

"ఇప్పుడు చెప్తను. మన ప్రెసిడెంటు గారితో

చర్చించిన తరువాత చెబుతాను." అన్నాడు దయానందం. "అందుకు మీ అందరి సహాయ సహకారాలు కావాలి."

"సరే సరే, ప్రొసీడ్!' అభినందించా రందరు.

* * * *

అవి నెలాఖరు రోజులు కావడంతో ఏం త్రాగకుండానే ఇంటికి వచ్చాడు సుబ్బారావు. తాగనందుకు మనసంతా అస్థిమితంగా ఉంది తనకు తెలీని వారెవరిపైనో కోపంగా ఉంది నీరసంగా, నిరుత్సాహంగా ఉంది ప్రాణం.

భార్య అందించిన కాఫీ త్రాగాడు, ఏం రుచించ లేదు నాలుక దానికొరకై పీకుతుంది. అన్య మనస్కంగానే భోజనానికి కూర్చున్నాడు. తినాలని పించడం లేదు.

'ఇది మనుషులు తినే తిండేనా?" భార్య వైపు కోపంగా చూస్తూ అన్నాడు.

"రోజూ తింటూనే ఉన్నారుగా. ఇవ్వాళే మీ గురించి మీకు కొత్తగా తెలిసొచ్చి నట్టుంది." విసురుగా జవాబిచ్చింది కమల. దెబ్బలు తిని తినీ ఆమె మొండిగా తయారై పోయింది. "కొడ్తే రెండు దెబ్బలు కొడ్తాడు" అనే దశకు చేరుకుంది. ఇప్పుడు మాటకు మాట జవాబివ్వడం అలవాటయింది.

భార్య మాటలు చురుక్కున తగిలాయతనికి. అన్నం తినకుండా ఉండడానికి మంచి కారణం. కంచాన్ని దూరంగా తోశాడు. "ఎంత మాట అన్నావే నన్ను, అంటే నేనే మనిషిని కాదన్నమాట. అంత మాట అనడానికి ఎంత ధైర్యమే నీకు" అంటూ ఆమె చెంపపై కొట్టాడు, జుట్టుపట్టిలాగి వీపుపై గుద్దినాడు.

కనీసం చిన్న మూలుగైనా మూలుగకుండా తన బాధను పెదాల బిగింపులోనే అదిమి పట్టుకుంది కమల. కాని చూస్తున్న పిల్లలిద్దరు పెద్దగా ఏడుపు లంకించుకున్నారు.

"నోరు మూస్తారా, మీకూ వేయాలా" కసిరాడు పిల్లల్ని. భార్యను కొట్టిన తరువాత మనసు కొంత శాంతించినట్లయింది తాగని కోపాన్ని ఈ విధంగా చల్లార్చుకున్నట్లయింది.

తాగుబోతుల్లో చాలా మంది ఇంతే. రోజూ పెళ్ళాన్ని కొడుతుంటారు త్రాగిన రోజున తాగిన మత్తులో కొడతారు. తాగని రోజున తాగలేదన్న అశాంతిలో కొడతారు.

వెళ్ళి మంచంపై వాలిపోయాడు. చాలా సేపటి వరకు నిద్ర పట్టలేదు. అనిశ్చితంగా అటూ ఇటూ దొర్లుతూనే ఉన్నాడు. భార్యాపిల్లలు ఎప్పుడు నిద్రపోయారో అతను పట్టించుకోలేదు దాదాపు ఒంటి గంట ప్రాంతంలో నిద్ర పట్టిందతనికి.

మూడు గంటలవుతుండగా తననెవరో తట్టి లేపుతుండడంతో మెలుకువ వచ్చిందతనికి బరువుగా కళ్ళు తెరచి చూశాడు. మసక వెలుతురులో కనిపించింది భార్య.

"ఏమిటీ?" విసుగ్గా అడిగాడు

"ఎవరో పెరటి తలుపు దగ్గర చప్పుడు చేస్తున్నారండి" భయంతో వణికి పోతుందామె.

"మనింట్లో ఏముందని వస్తారే. నీ భ్రమ అయి ఉంటుంది పడుకో" అని భార్య చేయి పట్టి దగ్గరికి లాక్కున్నాడు. ఆ సమయంలో అతనికి భార్యపై అవసరార్థ ప్రేమ కలిగింది.

"నిజమండీ చూద్దురుగాని రండి" అతనికి దూరంగా జరుగుతూ అంది.



వెధవగోల నువ్వూనూ అని విసుక్కుంటూ లేచాడు

ఏయ్, అరవకుండా అలాగే ఉండండి మా వాళ్ళు లోపలికి వస్తున్నారు అనే బొంగురు గొంతు కిటికీ అవతల్నుండి వినిపించింది

అదిరిపడి ఇద్దరూ అటు చూశారు మొహానికి గుడ్డ చుట్టుకున్న అస్పష్ట ఆకారం కనిపించింది

నగర శివార్లలో ఉన్న కాలనీ ఇళ్ళపై బందిపోట్ల దాడి అని రోజూ చూస్తున్న పేపరు వార్తలు జ్ఞాపకం వచ్చాయి సుబ్బారావుకు నిలువెల్లా చెమటలు పట్టేసి గొంతు తడారి పోయిందతనికి

అయ్యో దొంగలు దొంగలు అంటూ అరచింది కమల

అప్పుడు జ్ఞాపకం వచ్చింది సుబ్బారావుకి అరిస్తే చుట్టుప్రక్కల వాళ్ళు లేస్తారని వెంటనే గొంతు చించుకున్నాడు

దొంగలొచ్చారు సార్ దొంగలు ప్రభాకర్‌గారూ దొంగలండి, శేషగిరి గారూ దొంగలండి రండి సార్ రక్షించండి సార్ అతను అరవలేదు గావుకేకలు పెట్టాడు

ఏయ్ నోరు మూస్తారా కత్తి విసరమంటారా? కిటికీ అవతలున్న దొంగ కసిరాడు

ముందు గదిలోకి పరిగెత్తారు ఇద్దరూ అప్పటికే పెరటి తలుపులు కదుల్తున్నాయి తెరచుకోవడానికి

ప్రబాకర్‌గారూ దొంగ లొచ్చారు సార్ శేషగిరి గారూ దొంగలండి రక్షించండి అరచాడు సుబ్బారావు మళ్ళీ పిల్లలు ఏడుస్తున్నారు

ప్రక్కనున్న శేషగిరి ఇంట్లో లైట్లు వెలిగాయి

కొంత ధైర్య మొచ్చింది అరుస్తూనే ఉన్నాడు రక్షించండని గావుకేకలు పెడుతూనే ఉన్నాడు

ఈలోగా పెరటి తలుపులు బళ్ళున తెరచుకున్నాయి

ముగ్గురు ముసుగు వీరులు లోపలికి ప్రవేశించారు

ఓ దెబ్బ పడనే పడింది సుబ్బారావుకు నోరు

# ఈ సమాజం ఏం చేస్తోందీ..?

ముయ్యి అరచావంటే చంపేస్తాం గద్దించాడొకడు మిగతా ఇద్దరు గదులన్నీ వెతకసాగారు

బార్యాభర్తలిద్దరు చేష్టలుడిగి నిలబడ్డారు

మనం పొరపాటునే వచ్చాం ఈ దరిద్రుని ఇంట ఏం లేదురా అన్నాడు గదులు గాలించిన వారు

త్రాగడానికి అన్నీ అమ్ముకున్నట్లుంది వీడు

త్రాగడానికి పెళ్ళాన్ని కూడా అమ్ముకునేట్లున్నాడు

అవును పెళ్ళాం బావుంది రోయి అదృష్టవంతుడు

డబ్బులేకపోతేనేం పట్టుకోండి ఆమెను

వాళ్ళ మాటలు వింటుంటే స్పృహతప్పి పడిపోతానేమో అనిపించింది సుబ్బారావుకి

అంటే తన కళ్ళెదుటనే తన బార్యని ఊహించుకోలేక పోయాడు ఆమె దగ్గరికి వెళ్తున్నాడో దొంగ మీకు పుణ్యం ఉంటుంది నా దగ్గరికి రాకండి అంటూ మొత్తుకుంటుంది కమల వాడి మీదకు పోబోయాడు సుబ్బారావు కాని మిగతా ఇద్దరు అతన్ని ఒడిసి పట్టుకున్నారు ఏం చేయలేని నిస్సహాయ స్థితి రక్షిం అరుపు పూర్తి కానేలేదు ఎడమ వైపున ఉన్నవాడు కడుపులో పొడిచాడు పూర్తిగా నీరుగారి పోయాడతను ఏడు పొక్కటే తక్కువయింది

సరిగ్గా అప్పుడే బయట కాపలా ఉన్నవాడు అరచాడు రండిరోయి చుట్టు ప్రక్కల వాళ్ళంతా మేల్కొన్నారు కట్టిలు తీసుకొని వస్తున్నారు

అవి అమృతపు పలుకుల్లా తోచాయి సుబ్బారావుకు ముగ్గురూ వెనుదిరిగి పెరటి తలుపు వైపుకు పరిగెత్తారు

కొట్టండి

తన్నండి

పట్టుకోండి

అనే అరుపులతో కాలనీ అంతా మేల్కొంది చాలా మంది పరిగెత్తుతున్నట్లుగా అడుగుల చప్పుడు

ఉన్న చోటునే కూలబడిపోయి చేతుల్లో మొహాన్ని దాచుకొన్నాడు సుబ్బారావు

అప్పుడు వీధి తలుపు చప్పుడయింది సుబ్బారావుగారూ తలుపు తీయండి నేను ప్రబాకర్‌ని

గబుక్కున లేచి వెళ్ళి తలుపు తీశాడు

ఎదురుగా ప్రబాకర్ శేషగిరిలతో చాలా మంది కాలనీ వాసులు

ఏం పోలేదు కదా! అడిగాడు ప్రబాకర్

సమయానికి వచ్చి రక్షించారండీ ప్రబాకర్ గారూ మీ మేలు జన్మలో మరచిపోలేను అతని చేతులు పట్టుకొని ఊపేస్తూ అన్నాడు సుబ్బారావు రుద్ధకంఠంతో

ఏమీ పోలేదండి

దాందేముందండి తోటివారిగా మా ధర్మం మేం నిర్వర్తించాం

అందరు రకరకాలుగా పరామర్శించి వెళ్ళిపోయారు

ఇక ఆ రాత్రి నిద్రపోలేదు సుబ్బారావు కుటుంబం

* * * *

అయిదారు రోజులు గడచి పోయాయి జీతాలందిన వారం అది ఆ రోజున నిండా త్రాగి వచ్చాడు సుబ్బారావు

మళ్ళీ త్రాగివచ్చారా ఛీ! మీరిక బాగుపడరు చీత్కారంగా అంది కమల

నా సంపాదన నేను త్రాగితే నీకేమయిందే మద్యలో నన్నే ఛీ కొడతావా అంటూ కోపంగా తూలుతూనే ఆమెను పట్టుకొని కొట్టాడు

ఇదే చేతనవును మీకు ఇంతకన్నా ఏం చేయగలరు మీరు దెబ్బలు భరిస్తూనే అందామె

ఆఁ అంతలేసి మాట లంటున్నావా నీకంత కష్టంగా ఉంటే నా ఇంట్లో ఉండకు పద అంటూ రెక్క పట్టుకొని బయటకు ఈడ్చసాగాడు

భర్త అలా తనను ఒ మటకు తోసేస్తుంటే వణికిపోయింది కమల ఎంత గొడవైనా ఇంట్లో అయితే పరవాలేదు కాని వీదిన పడితే కాపురం నవ్వులపాలై పోతుందని ఆమె బాద


వద్దండి నా మాట వినండి అందరూ చూస్తారు బావుండదండి బ్రతిమాలుకుంది దీనంగా

ఆమె అలా దిగిరాగానే మరీ రెచ్చిపోయాడతను చూస్తేనేం! నాకు బయమా నీవిక నా ఇంట్లో ఉండడానికి వీల్లేదు నడు బయటకు అని బలంగా ఆమెను బయటకు గెంటి వేశాడు

పిల్లలు అలవాటయినట్లుగా ఏడుస్తున్నారు వాళ్ళని కూడా బయటకు తోశాడు

అందరూ చూస్తున్నారండీ నన్ను లోపలికి రానీయండి సిగ్గుతో కుంచించుకుపోతూ లోగొంతుకతో వేడుకుంటుంది

సరిగ్గా ఆ సమయంలోనే ఎదురుగా ప్రబాకర్ ఇంట్లో ప్రబాకర్ దయానందం మాట్లాడుతున్నారు ప్రక్కింటి శేషగిరి కమిటీ అద్యక్షుడిని తీసుకురావడానికి వెళ్ళాడు



చూస్తే నాకేం భయమా నిన్నిక ఇంట్లోకి రానిచ్చేది లేదు ఎక్కడికి కెళ్ళి చస్తావో చావు అంటూ వడాలున తలుపు మూసుకున్నాడు సుబ్బారావు జేబులో ఉన్న క్వార్టరు బాటిల్ తాగడానికి

ఏమండీ తలుపు తీయండి ఏడుస్తూనే తలుపు బాదుతుంది కమల

అవేమీ వినిపించుకునే స్థితిలో లేడు సుబ్బారావు తన ఏదిలో తాను నిమగ్నమై స్వర్గానికి దారి వెతుక్కుంటున్నాడు భార్య ఏడుపు అతనికి మంచి సంగీతంలా వినబడుతుంది

నీవు ప్రక్కకు జరుగమ్మా నేను సుబ్బారావు గార్కి నచ్చచెపుతాను అన్న మాటలకు వెనుదిరిగింది కమల వెనుక ప్రభాకర్ దయానందం నిలబడి ఉన్నారు అప్పుడే శేషగిరి కూడా ఇద్దరు ముగ్గురితో కలిసి వస్తున్నాడు

తడబడుతూ ప్రక్కకు తప్పుకుందామె

సుబ్బారావు గారూ నేను మీ ఎదురింటి ప్రభాకర్‌ని తలుపు తీయండి

నేనిప్పుడు ఎవరు చెప్పినా తలుపు తీయను తీస్తే అది లోపలికి వస్తుంది ముద్ద ముద్దగా వస్తున్నాయి మాటలు

అవిడ గారు వెళ్ళిపోయారు ముందు తలుపు తీయండి మీతో ఓ ముఖ్య విషయం మాట్లాడాలి సౌమ్యంగా అన్నాడు ప్రభాకర్

సరే తీస్తానుండండి అంటూ తలుపు తీసిన సుబ్బారావు వాకిలి నిండా ఉన్న జనాన్ని చూసి అప్రయత్నంగానే ఓ అడుగు వెనక్కేశాడు వీళ్ళంతా ఎందుకొచ్చారో అర్థం కాలేదతనికి

ముందు మీరు ప్రక్కకు తప్పుకోండి అమె లోపలికి వెళ్తుంది

జరుగకూడదనుకుంటూనే ప్రక్కకు జరిగాడు కమల పిల్లలతో లోపలికి వెళ్ళిపోయింది అమె అలా లోపలికి రావడం సుబ్బారావుకి కోపం

# ఈ సమాజం ఏం చేస్తోందీ . ?

తెప్పించింది

ఏమిటివంతా ఎందుకొచ్చారు మీరు అడిగాడు

ఎంత మర్యాదస్తులుంటే కాలనీ మీరిలా రోజూ తాగి వచ్చి ఆమెను కొట్టడం తిట్టడం బయటకు గెంటటం ఏం బావోలేదండి అన్నాడు ప్రభాకర్

అందరి ముందలా తనను దోషిని చేస్తూ మాట్లాడటంతో అవమానంతో ఉడికిపోయి ఆవేశం తెచ్చుకున్నాడు

ఏమిటండి నాకు నీతులు చెప్పొచ్చారు నా డబ్బుతోనే నేను తాగుతున్నాను అలాగే నా పెళ్ళాన్ని నేను కొట్టుకుంటాను తిట్టుకుంటాను బయటకు గెంటేస్తాను అది నా యిష్టం అడగడానికి మీరెవరు హూ ఆర్ యూ హుంకరించాడు సుబ్బారావు

అప్పటికే వాకిలి నిండిపోయి రోడ్డు మీద కూడ నిలబడి ఉన్నారు కాలనీ వాసులు అప్పుడు అందర్నీ తోసుకుంటూ ముందుకు వచ్చాడు దయానందం

మేమెవరమని అడుగుతున్నావు కదూ అడిగాడు

అవును మళ్ళీ అడుగుతున్నాను నా కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి మీరెవరు? గట్టిగా అరిచాడు

మేమెవరమా అంటూ అరచేతితో అతని మొహంపై గట్టిగా చరిచాడు దయానందం సుబ్బారావు పడిపోకుండా పట్టుకున్నాడు ప్రభాకర్

మొన్న రాత్రి నీ భార్య అపవిత్రం కాకుండా కాపాడాం చూడు వాళ్ళమే మేము ఈ రోజు నీ భార్య మర్యాదనీ గౌరవాన్నీ కాపాడ్డానికి వచ్చాం! ఇంకా



కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర జానపద నృత్య పోటీలలో ప్రథమ బహుమతి బంగారు పతకము వెండి గండ పెండెరము కళా తపస్వీ బిరుదు పొందిన నిజామాబాద్ కళాభారతి విద్యార్థిని (11 సం ) బేబి హరిణి

చెప్పాలంటే మేమే సమాజం!! మేమే సంఘం!! నిన్నూ నీ భార్యనీ నీ ఆస్తినీ అనుక్షణం కాపాడే సమాజం మేమే!! నీకు గౌరవ మర్యాదల్ని ఆపాదిస్తున్న సంఘం మేమే!! ఆ రోజు దొంగల బారి నుండి నిన్ను కాపాడ్డానికి నిద్ర మేల్కొని పరిగెత్తుకు వచ్చినప్పుడు మేమెవరమని అడగ లేదేం?! నీవు బాగుగా ఉండడం మాకెంత అవసరమో నీవు చెడుగా ఉండకుండా ఉండడం అనేది కూడా అంతే అవసరం

ఏం మాట్లాడలేక పోయాడు సుబ్బారావు దయానందంకు బదులు చెప్పగలిగే సమాధానం అతని దగ్గర లేదు

ఇంకో నాలుగు తగిలించండి అప్పటికి గాని బుద్ధొస్తుందేమో గుంపులో నుండి ఎవరో అన్నారు

అవును తన్నండి తన్నండి పెళ్ళాన్ని కొట్టడం మగతనమా అన్ని గొంతుకలు ముక్తకంఠంతో అరిచాయి

నీవు నీ వైఖరి మార్చుకోనట్టయితే అదే శాస్తి జరుగుతుంది జాగ్రత్త అన్నాడు దయానందం వెళ్ళబోతూ

నెత్తురు చుక్క లేనట్టుగా పాలిపోయింది సుబ్బారావు మొహం అందరూ వెళ్ళిపోయారు ఒక్కడు అలాగే నిలబడిపోయాడు ఎంతసేపు అలా నిలబడినా చివరికతను తన భార్యాపిల్లలున్న ఇంటి లోపలికి వెళ్ళవలసిందే మరో మార్గం లేదిప్పుడు ఎందుకంటే అతనున్న సమాజం మాదేం పోయిందిలే అనే నిర్లిప్తత నుండి బయట పడింది!! □

